
# స్వైహార రహస్యాలు



## తొలి కులుకు:

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన పాఠక మహాశయులకు ముక్కుపేరిశాస్త్రి నమస్కారములు.

నాయాభై ఎనిమిదేళ్ల జీవితంలోనూ ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది.

ఎందుకంటే:—

"నన్ను కథానాయకుడుగా చేసి నా మీద ఒక కథ రాసిపెట్టండయ్యా" అని ఎంతోమందిని బతిమాలాను. చాలామందికి నా 'నోటిమాటలు' చెవికి కూడా ఎక్కలేదు. కాని, వీడున్నాడే— పి. నాగాంజనేయులు —వీడికి మాత్రం నా

'ముక్కు మాటలు' మనను కెక్కి, నా మీద ఒక కథ కాగితాలమీదకెక్కేసి నా దగ్గరకు తీసుకు వచ్చాడు.

మా వంశంలో తరతరాలనుంచీ నా వరకూ పురుషులందరికీ ముక్కుతో మాట్లాడే అలవాటు ఉండటం వల్ల ఈ కథలో కూడా నేను మాట్లాడవలసినప్పుడల్లా ముక్కుమాటలే వ్రాశాడుట. ఈ కథ చదువుదామని ఉత్సాహపడ్డాను. కాని, "అచ్చైన తర్వాత చదువుకుందువుగానిలే" అంటూ కాగితాలు లాక్కున్నాడు.

గబుక్కున నాకూ ఒక ఆశ కలిగింది.

"ఒరేయ్, నువ్వు వ్రాసింది గనక అచ్చయితే నేను వ్రాసింది కూడా అచ్చేయించరా" అంటూ ఈ పై విషయాలన్నీ గబగబా వ్రాసి ఇచ్చాను.

మరో మాట. మా కంపెనీలో మంచి మేలు రకమైన పొగాకుతో చేసిన రకరకాల నస్యములు లభిస్తాయి. వలయువారు: 'ముక్కు పేరిశాస్త్రి, పేరిశాస్త్రి నస్య నిలయం, ఆంధ్రప్రదేశ్'కు వ్రాయండి. ఇలా మీ మనః పీఠాలపై ముద్ర వెయ్యాలని కోరే—

ము. పే. శాస్త్రి,
ఆంధ్రప్రదేశ్,
ది. 4—3—1964.

## కథా ప్రారంభం

'పేరిశాస్త్రి నస్య నిలయం'లో పేరిశాస్త్రి విఘ్నేశ్వర పూజచేసి, తక్షణం చిటికెడు నస్యం పీల్చి తాపీగా కూర్చున్నాడు, బోణీకోసం ఎదురు చూస్తూ. ఇంతలో "భామనే సత్యభామనే— ఓయమ్మ నే భామనే సత్యభామనే" అని పాడుతూ వచ్చారు భాగవతులు. గిరజాల జుట్టు, రంగు పూసుకున్న ముఖంతో సత్యభామ, ఒళ్ళంతా నీలంరంగు పూసుకుని కృష్ణుడు, పౌర్ణమి తిత్తి కొట్టేవాడు, మద్దెల వాడు, తాళాలవాడు, వంతపాటలవాడు.

కృష్ణుడు, సత్యభామ నృత్యం చేస్తున్నారు. ఉచితంగా దొరికిన నృత్యాన్ని అత్యాసక్తితో చూస్తున్నాడు పేరిశాస్త్రి.

పాట, నృత్యం పూర్తయ్యాక, "ధర్మ ప్రభువులు పేరిశాస్త్రిగారు. దసరా పండుగలు. ఒక రూపాయి బహుమానించాలి. భాగోతులం" అంటూ సత్యభామ పేరిశాస్త్రిని సమీపించింది.

వంత పలికారు వంతపాటగాళ్ళు.

"పొండి. పొండి. బహుమానాలట్ట, బహుమానాలేవ్. ఇప్పుడేళ్ళేదు. వచ్చే ఏడాది రండి. వెళ్ళండి" అంటూ ముఖం పక్కకు తిప్పుకున్నాడు పేరిశాస్త్రి.

"దాన కర్ణుడుకూడా మీకు సాటిరాడు. మీరిలా అనకండి! ఎప్పుడూ వచ్చేవాళ్ళంకాదు. ఒక్క రూపాయి!" అర్థించింది సత్యభామ.

"ఒక్క రూపాయి కాదుగదా, ఒక్క దమ్మిడీ కూడా మీరులా దగ్గర నమూలు వెయ్యలేరు! లేరే ఇవ్వలు" అన్నాడు శాస్త్రి.

పేరిశాస్త్రిని చూసి అతణ్ణి ఏడిపించాలని ఉత్సాహించాడు కృష్ణుడు.

ఇచ్చిపుచ్చుకోవడానికి చాలా పేర్లు ఉన్నాయి. వాటిలో వ్యాపారం అన్నది ఒకటి. ఇది సక్రమంగా సాగి సత్ఫలితాలు చేకూర్చాలంటే సంతృప్తి కలుగ చేయడం అవశ్యకం. అంతకుమించి నమ్మకం అన్నది ప్రధానం. మోసానికి పర్యాయపదమే వ్యాపారం అని అభిప్రాయపడితే పరిణామం నిర్ణయించలేము.

"ఏమండోయ్, పేరిశాస్త్రిగారూ! నేను కృష్ణ పరమాత్మను. నేను 'హాష్' అంటూ నా చేత్తో ఇలా అన్నానంటే మీ గల్లాపెట్టెలో డబ్బంతా నా దగ్గరకొచ్చి పడుతుంది. ఏమిటనుకున్నారో" అన్నాడు నవ్వుతూ.

"నీ వేషాల్ని చూసి బోసపోతాలు కుల్లారేవో! నీ 'టాటా'లు నా దగ్గర పలికిరావ్. ఆ" అన్నాడు పేరిశాస్త్రి హేళనగా.

"భాగోతులకు ధర్మం చేస్తే మీ వ్యాపారం వృద్ధవుతుంది. మీ ఇల్లు కోటవుతుంది. మీ దుకాణం ఈ ఊరంతా ఆక్రమించుకుంటుంది" అన్నాడు పౌర్ణమి తిత్తిగాడు.

"ఓయబ్బో! మీరు నాకు వ్యాపార రహస్యాలు నేర్పుతున్నారే! నీ వ్యాపార రహస్యాలు నా దగ్గర సాగవ్" అన్నాడు శాస్త్రి.

"బాబ్బాబు, అలా అనకండి."

"ముద్దు కదుల్తారా, లేదా?" గదమాయించాడు శాస్త్రి.

ఇక లాభం లేదనుకుంది సత్యభామ.

"పోనీ, ఒక చిటికెడు నస్య ప్రదానం చేయించండి. మీ పేరు చెప్పుకుని తలో కాస్త నాసన చూస్తాము" అంటూ చెయ్యి జాపింది.

"ఇత్తవరకూ బోణీలేదూ, నల్లకాదూ లేదు. పొద్దున్నే తయారయ్యారు తద్దినాల్! పొండి!" చిదరించుకొని కోప్పడ్డాడు శాస్త్రి.

అప్పుడే పోలీసు వెంకటసామి ఆ త్రోవనే తన డ్యూటీకి వెళ్ళుతున్నాడు. పేరిశాస్త్రికి గభాల్న ఐడియా వచ్చింది.

"పోతారా, పోలీసుల్ని పిలవమంటారా?" డబాయించాడు.

"నాప్లాటు వాయిస్తే పరుగెత్తుకొస్తారు, ప్రపంచంలో పోలీసులంతా" అన్నాడు కృష్ణుడు మరి కాస్త సరదాగా.

పేరిశాస్త్రి కీపిరి అరికాలి మంట నెత్తికెక్కింది.

"పోలీ సెక్కటస్వామీ" అని గట్టిగా అరిచాడు వెళ్ళే వెంకటస్వామిని చూస్తూ.

వెంకటస్వామి ఒక్కసారిగా ఆగి, అటూ ఇటూ చూస్తున్నాడు, 'ఎవరు పిలిచారా?' అని. పాపం భాగోతులుకూడా వెంకటస్వామిని చూసి భయపడ్డారు.

"పోనీలే, నాయనా! పాడుం భాగ్యానికి పోలీసులెందుకు?" అంటూ కదిలింది సత్యభామ.

పి. నాగాంజనేయులు

"పోలీసుల్నెందుకు నమ్ముతారు, పేరిశాస్త్రిగారూ! ఇంత తప్పు కనపడితే అంత తప్పుగా చూపించి వాళ్ళ చెప్పుచేతుల్లో ఉప్పుతినిపిస్తారు" అంటూ కృష్ణుడు హితోపదేశం చేసి తన బృందంతో కలిసిపోయాడు.

"హడ్డరి చచ్చారు. వెధవలు. వేషాలేసి లోకాల్ని బోనవేస్తున్నారు" అంటూ మరో చిటికెడు పొడుం తృప్తిగా పీల్చి తాపీగా కూర్చున్నాడు, బోణీకోసం ఎదురుచూస్తూ.

ఆ రోజు రాత్రి 9 గంటలకు—

పరబ్రహ్మ స్వరూపాన్ని కుమ్ముతున్నాడు పేరిశాస్త్రి (అన్నం పరబ్రహ్మ స్వరూపం). భార్య పిచ్చమ్మ వడ్డిస్తూంది.

"అల్లుట్ను, చెప్పడబ్బరిచిపోయాను. నా పిల్లడికి కొడుకు పుట్టాట్ట. బద్యాల్లేవ్ ఉత్తరం వచ్చింది" అన్నాడు పేరిశాస్త్రి.

"అందరికీ పుడతారు. పెళ్ళయినాలుగేళ్ళయినా, మనమ్మాయికి మాత్రం ఆ అదృష్టం లేదు" అంది పిచ్చమ్మ బాధగా. గంగను గ్రోలుతున్నాడు పేరిశాస్త్రి.

"ఏమండీ, కాకినాడ ఒక ఉత్తరమ్ముక్క వ్రాయండి! అమ్మాయెల్లాఉందో, అల్లుడెలా ఉన్నాడో, వాళ్ళ పరిస్థితి ఏమిటో?" నెమ్మదిగా ప్రాధేయపడింది పిచ్చమ్మ.

"చాల్లే ఊర్కో! అల్లుట్ట, అల్లుడు! ఆరు నెల్లయిచ్చి ఒక్క ఉత్తర బ్బుక్కయినా రాశాడా? పొగరుబోతు వెధవ!" తాడెత్తు లేచాడు పేరిశాస్త్రి.

"ఎందుకండీ, అంతకోపం? ఒక్క సైకిలు అడిగినందుకు..." అల్లుడిని సమర్థించబోయింది పిచ్చమ్మ.

"సైకిల్ కోసవ్ కాదే. వాడు ఇప్పటికైలా లాదాట విలి ఇక్కడికి వచ్చి లా వ్యాపారవ్ చూస్తూ ట్టే... వెధవ రెండు చక్రాల సైకిలేట్టే, మూడు చక్రాల సైకిలు కొలిపెడతా. లీకు వాయిలు రవికకూడా కొలిపెడతా" అన్నాడు పేరిశాస్త్రి చెయ్యి కడుక్కుంటూ.

ఇంతలో తలుపు తట్టిన శబ్దమయింది. పేరిశాస్త్రి వెళ్ళి తలుపు తీశాడు.

ఎవరో ముఖాన విభూతి, గిరజాల తలకాయ, చెవులకు రాళ్ళ దుద్దులు, బిళ్ళగోచీపంచె, తెల్ల లాల్చీ ధరించిన వ్యక్తి.

"నమస్కారం పేరిశాస్త్రిగారూ" అన్నాడు.

"ఆ! లబస్కారవ్, ఎవరన్నీ మీరు? ఎప్పుడిటొచ్చారు? ఇప్పాటికేలా?" అంటూ ప్రశ్నించాడు పేరిశాస్త్రి. కూర్చోమనికూడా అనలేదు.

# ఇంటింటా ఓ 'ఎవరెడి' టార్చి వుండి తీరాలి









- ★ తక్కిన టార్చి లేవీకూడా వీటిలా పనిచేసి ఎక్కువకాలం మన్నవు.
- ★ అతుకులేనిదృఢమైనవీటిగొట్టాలు అల్యూమినియంతో చేయబడ నందున త్రుప్పు పట్టనే పట్టవు.
- ★ 'ఎవరెడి' టార్చిలకు నమ్మకంగా బాగా పనిచేసే'ఎవరెడి' స్విచ్‌లు. ప్రత్యేకమైన రిఫ్లెక్టర్లు అమర్చబడి వున్నందున కాంతికిరణాలు సూటిగా, దట్టంగా పడతాయి.
- ★ మీకు నచ్చిన 'ఎవరెడి' టార్చిని నేడే కొనుక్కోండి!

ఎవరెడి
టైప్ నం॥ 4541
(బ్యాటరీలు అడుగునుంచి పెట్టుకోవచ్చు)
ధర రూ. 3.75 మాత్రమే.
950 నం॥ బ్యాటరీలు—
ఒక్కొక్కటి 56 పైసలు మాత్రమే. పన్నులు అదనం.

## ఎవరెడి
టార్చిలు • బ్యాటరీలు
బల్బులు • మ్యాంటిల్సు

యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్

Distributors:—

**RAMA AGENCIES,**
**CHINNA BAZAR, NELLORE**

JWTUC-6


# వ్యాపార రహస్యాలు

"నన్ను శివతాండవం శంకరశాస్త్రి అంటారండి" అన్నాడా వ్యక్తి.

"ఓహో! మీపేరు ప్రఖ్యాతులువిట్నాలే ఉల్లాలు! మీది కాకినాడకాదూ?" అన్నాడు శాస్త్రి.

"అవునండీ! మీ అమ్మాయి, అల్లుడు మా ఇంట్లోనే అద్దెకుంటున్నారులెండి, రెండునెళ్ళ నుంచీ."

పేరిశాస్త్రి ముఖం చేటంతయింది. గబగబా కుర్చీ, బల్ల వేసి "కూర్చోండి, కూర్చోండి. బచ్చీళ్ళుచ్చుకుట్టారా?" అంటూ మర్యాద చెయ్యడం మొదలు పెట్టాడు.

"ఏబ్బె! ఫరవాలేదు లెండీ!" అంటూనే బల్ల మీద చతికిలపడి, "మీ అమ్మాయీ, అల్లుడూ కులాసాగానే ఉన్నారు. మరో శుభవార్త. మీరు కొద్ది రోజుల్లో మాతామహులు కాబోతున్నారు" అంటూ ఇకిలించాడు శంకరశాస్త్రి.

"బాబుగారూ! మీరు మా ఇంట్లో భోజనం చేసి మరీ వెళ్ళాలి" అంటూ వంటింటిలోనుంచి పరుగెత్తుకు వచ్చింది పిచ్చమ్మ.

"ఆఁ. అవులెడ్డోయ్! మీరు తప్పకుడ్డా భోంచేసి మరీ వెళ్ళాలి" అని వంత పలికాడు పేరిశాస్త్రి.

"ఆఁ! ఫరవాలేదండీ. భోజనానికేముంది" అని సిగ్గుపడి, "ముఖ్యవిషయమేమిటంటే... మీఅల్లుడికి మీమీద ఏదో కోపం కలిగిందట కదూ? అతడిప్పుడు చాలా పశ్చాత్తాప పడుతున్నాడట. అమ్మాయీ, అల్లుడూ ఇక్కడికే వచ్చి మీరు చెప్పిన మాట ప్రకారం నడుచుకుంటారట. కాని మీకు ఒక ఉత్తరం వ్రాయడానికి కూడా అతనికి సిగ్గేస్తోందట. ఈ విషయం మీఅమ్మాయే స్వయంగా నాతో చెప్పింది. మీకు తెలియజెయ్యమంది. త్వరలో అతనిచేతనే ఉత్తరం వ్రాయిస్తానని కూడా చెప్పమంది. మరి నేను వస్తానండీ. పొద్దున్నే మళ్ళీ అమరావతి కూడా వెళ్ళాలి" అంటూ లేచాడు శంకర శాస్త్రి.

"అబ్బె! మీరు మాఇంట్లో విస్తరెయ్యకుండా వెళ్ళడానికి వీల్లేదు" అంటూ పిచ్చమ్మ, పేరిశాస్త్రి భల్లూకపు పట్టుపట్టి ఒక లీటరు బియ్యపు అన్నం, అరకిలో వంకాయకూర, ఒక కిలో కందిపచ్చడి, మరో కిలో ఆవకాయ, అర కిలో నెయ్యి, అర లీటరు మెంతిచల్ల, ఒక లీటరు చల్ల శంకరశాస్త్రికోసం ఖర్చుపెట్టారు.

భోజనానంతరం శంకరశాస్త్రి తన బొడ్లోని పొడుంకాయ తీసి ఒక చిటికెడు వేసుకోబోతున్నాడు.

"అబ్బెబ్బె. ఉడ్డడ్డి. మాచ్చి గోదావరి లక్క పొడుబు ఒకటోక్లాసు దిస్తాలు రడ్డి" అంటూ పేరిశాస్త్రి శంకరశాస్త్రి పొడుంకాయకు అడ్డుపడ్డాడు.

ఇంటిలోనే పొడుం దుకాణం కాబట్టి, గబగబా

షాపు తెరిచాడు. ఇద్దరూ లోపలికి వెళ్ళారు.

ఒక బల్ల. బల్లమీద అయిదు జాడీలు. మరో పెద్ద అద్దాల బీరువా. బీరువాలో అయిదు సొరుగులు. ఒక్కో సొరుగులో ఒక్కో రకం లేబిలు ఉన్న రకరకాల డబ్బాలు ఉన్నాయి చిన్నవీ, పెద్దవీను.

"ఇదిగో ఇది చూడండి" అంటూ ఒకజాడీలో పొడుం ఒక చిటికెడు వేశాడు పేరిశాస్త్రి శంకర శాస్త్రికి. ఒక్కసారిగా అదంతా పీల్చేసి పరమానంద భరితుడయ్యాడు శంకరశాస్త్రి.

"ఆహాహా! ఏం పొడుమండీ! ఏం హస్తవాసండీ!" అని పొగిడి, "ఏదీ,మరో చిటికెడు వేయించండి" అంటూ చెయ్యి చాపాడు శంకరశాస్త్రి.

"తులవ్ రెడ్డు రూపాయలండీ ఇది" అన్నాడు పేరిశాస్త్రి. శంకరశాస్త్రి ఉలిక్కి పడ్డాడు.

"ఏదీ! మీ పొడుక్కాయి ఇలా ఇవ్వండి. అద్దులో వేసిస్తాలు" అంటూ చెయ్యిచాపాడు పేరిశాస్త్రి. అప్పటికిగాని తేరుకోలేదు శంకర శాస్త్రి. పొడుంకాయ తీసిచ్చాడు. దానిలో పొడుము వంచేసి తన పొడుం దాన్నిండా వేసిచ్చాడు పేరిశాస్త్రి.

"అయితే మీ షాపులో ఎన్ని క్లాసులున్నాయండీ?" కుతూహలంతో ప్రశ్నించాడు శంకర శాస్త్రి.

"అయిదుక్లాసులండీ. ఇప్పుడు మీరు పీల్చింది ఒకటోక్లాసు. ఆవునేతితో చేశాలు. ఇది రెండో క్లాసు. గేదెనెయ్యి. ఇది మూడోక్లాసు. డాల్డా. ఇది నాల్గోక్లాసు. లువ్వులలూాలి. ఇది అయిదోక్లాసు. వేరుశెనగలూాలి. ఇవన్నీ వ్యాపార రహస్యాలు. లేలు చెప్పకూడదనుకోండి. అయినా అప్తులు కాబట్టి మీకు చెప్పాలు" అన్నాడు పేరిశాస్త్రి నవ్వుతూ.

అదే శ్రుతికి మధ్యమ శ్రుతిలో నవ్వాడు శంకర శాస్త్రి.

షాపుమూసి ఇద్దరూ ఇంట్లోకి వెళ్ళారు. అప్పటికే వాళ్ళిద్దరికోసం రెండు పక్కలు వేసి ఉంచింది పిచ్చమ్మ. దోమతెర మంచంమీద శంకర శాస్త్రిని పడుకోబెట్టి, తను ఆ పక్కనే మలత మంచంమీద పడుకున్నాడు పేరిశాస్త్రి.

"ఇత్తకి మీరిటురేప్పలిటీదొచ్చారో చెప్పారు కారు" అన్నాడు పేరిశాస్త్రి.

"ఈ ఊళ్ళో పిపనిమీదే దిగాను, దారేకదా అని. నా పని అమరావతిలో. అక్కడ ఈ మధ్య 'ఇంద్రభవనం' అనే హాలు కట్టారు తెలుసా?"

"లాకే తెలుస్తాయండీ ఈ గొడవలు?" అన్నాడు పేరిశాస్త్రి.

"అక్కడరేపురాత్రి నాదాన్నప్రోగ్రాంఉంది" అన్నాడు శంకరశాస్త్రి.

"శివతాండవమేలా?" ఆసక్తితో అడిగాడు పేరిశాస్త్రి.

"ఆఁ! అదేగదండీ మన ప్రత్యేకత" అన్నాడు శంకర శాస్త్రి.

"మీ రొక్కరే చేస్తారా? ఇంకా ఎవరన్నా కూడా...."

"నాది మామూలు శివతాండవం కాదండీ. శివుడు నాట్యం చేస్తుంటే సరస్వతీదేవి వీణ వాయిస్తుంది. బ్రహ్మ మద్దెల వాయిస్తాడు. పార్వతీదేవి, విష్ణువు, లక్ష్మి, మిగతా ముక్కోటి దేవతలూ చూచి ఆనందిస్తారు. చాలా బాగుంటుం దంటారు చూచినవాళ్లంతా. రేపు మీరూ రాకూడదూ నాతో" అన్నాడు శంకర శాస్త్రి.

"అవులండీ, వస్తా. తప్పకుండా వస్తా. గుట్టూరు లుచ్చి పొగాకుకూడా తెచ్చుకోవాలి" అన్నాడు పేరిశాస్త్రి.

"చూడండి, పేరిశాస్త్రిగారూ! ఆప్తులు కాబట్టి మీతో చెబుతున్నాను. ఈ మధ్య నాకొక తాటాకు గ్రంథం దొరికింది. అందులో అత్యద్భుతమైన నస్యయోగం ఒకటి వ్రాసి ఉంది. మీరది ప్రయత్నించి చూడండి. మీ వ్యాపారం ఎంత పెరిగిపోతుందో!" అన్నాడు శంకరశాస్త్రి మరో చిటికెడు పీల్చి.


"చెప్పండి, బాబూ. అత్తకల్లాలా!" అంటూ లేచికూర్చున్నాడు పేరిశాస్త్రి.

"గంగానదీ ద్వీపంలో పండిన పవిత్రమైన పసిడి పొగాకును తెచ్చి మూంచి కణకణలాడే నిప్పులమీద కాచాలి. కణకణలాడ్డం అంటే, శివుని మూడవనేత్రంతో సమానమైన వేడి అన్నమాట. అలా కాచిన పొగాకును కంచు, రాగి కలిసినపాత్రలో—అంటే కమండలాలు అల్లా తయారైన పాత్రలేలెండి—వేసి మూంచి గదలాంటి బండతో నూరాలి. అందులో, శంఖాలున్నాయే, వాటిని పగలగొట్టి తగినంత వేసి మెత్తగా నూరాలి. దానికి శ్రేష్ఠమైన ఒకటోక్లాసు ఆవునెయ్యి, అంటే కామధేనువు నెయ్యిలాంటిది వేసి మరీ మెత్తగా నూరాలి."

"అబ్బ! ఆహా! ఇప్పుడే బుక్కూరుతోద్దండీ" అన్నాడు పేరిశాస్త్రి.

"ఇంకా వినండి. హిమాలయ పర్వతాల్లో గౌరీశంకర శిఖరమని ఉంది. అక్కడ నరేడు కాయలు మహాశ్రేష్ఠం. ఆ కాయలు సంపాదించి వాటిల్లో ఈపొడుం కూరి, విష్ణుమూర్తి దగ్గర ఒక చిత్రం ఉంటుంది చూశారా..."

"లేలెప్పుడూ చూళ్ళేదండీ" అన్నాడు పేరిశాస్త్రి. "ఉంటుందిలెండి. అందులోఆయన్ని 'వేత్రహస్తుడు' అన్నారు. ఊఁ. అలాటి బెత్తాన్ని తెచ్చి చిన్నచిన్న బిరడాల్లాగాకోసి, ఆకాయలకుపెట్టాలి. ఇది సాధించారా, మీ ఇల్లంతా బంగారమే. ఆ పొడుంకాయ కాయగానే అమ్మవచ్చు. ఒక్కసారి



చి. అరికపూడి రామశాస్త్రి. చి. సౌ. కోడూరి కౌసల్యాదేవి

చి. అరికపూడి రామశాస్త్రితో చి. సౌ. కోడూరి కౌసల్యాదేవి (ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక పాఠకుల అభిమాన రచయిత్రి) వివాహం 1965 జూన్ 20 వ తేదీ ఆదివారం రాత్రి తిరుమలలో జరిగింది. వధూవరులకు మా శుభాకాంక్షలు.

—ఎడిటర్




కండ్ల అందానికి రక్షణకు

దర్ బార్ కాజల్

కాటుక (రిజిష్టర్డు)

తయారుచేయువారు:
రాంబీర్ కంపెని. బొంబాయి—4.






## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీవరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లాగాయతు 12 మాసములలోను మీయొక్క పరిస్థితులు, ... జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం ... మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారిగా వ్రాసి రు. 1—25 న. పై.లకు మాత్రము వి.పి. గా పంపగలము. వి.పి.చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహములేవైనా ఉన్న యెడల శాంతిచేయువిధానంకూడ తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన జాతకము మీకు తృప్తిగాలేనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (A.W.P.) P.B. 86, Jullundur City.





లిటిల్స్
గ్రైప్ వాటర్

చంటిబిడ్డలకు పెదబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.



తయారుచేయువారు:
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్,
మద్రాసు—2.


# వ్యాపార రహస్యాలు

పీల్చిన వాళ్ళు మళ్ళీ వదలరు. తులం ఏ రూపాయలైనా ఎగరేసుకు పోతారు" అన్నాడు శంకరశాస్త్రి నవ్వుతూ.

"లిజగ్గా అత్త బాగుట్నదా డ్డీ, ఆపొడువు?"

"బాగా? భలేవారు. అది నిద్రారాక్షసం, జలదోషహరం, విజ్ఞాన కల్పకం, జ్ఞాన తేజో దీప్తమూనా" అన్నాడు శంకర శాస్త్రి కనుబొమలు ఎగరవేస్తూ.

"ఆఁ' అని నోరెళ్ల బెట్టాడు పేరిశాస్త్రి.

"ఆఁ! ఆ పొడుం గనుక పీలిస్తే నుదుటిమీద నిరంతరం రకరకాల వ్రాతలు వ్రాసే బ్రహ్మదేవుడివనీ, జగత్పాలనంచేసే విష్ణువువనీ మరింత సులువై పోతాయి. ఆఖరికి నిత్యాభిషేకాలవల్ల నిరంతర జలదోషంతో బాధపడే ఆ శంకరుడి ఆరోగ్యం కూడా చక్కబడుతుంది. అంతమహాత్యం గల పొడుమన్నమాట. ఏమనుకున్నారో!" అన్నాడు శంకరశాస్త్రి చేతులు తిప్పుతూ.

వచ్చిన దగ్గరనుంచి శంకరశాస్త్రి చెప్పిన కబుర్లు చూస్తే, అన్నీకలలుగానే కనిపిస్తున్నాయి. అల్లుడూ, కూతురూ ఇంటికి వస్తారా? నిజంగా తను అటువంటి పొడుం చేయగలడా? అంతధనం ఆర్జించగలడా? ఇవే ఆలోచనలు. మరో మాట మాట్లాడడం మానేశాడు పేరిశాస్త్రి.

• • •

ఉయ్యాల మంచంలో బోసి నవ్వులు కురిపించే గుమ్మడి పండులాంటి తన మనవణ్ణి, జోలపాట పాట పాడుతున్న తన కూతురిని, గొప్ప దీక్షతో తన వ్యాపారాన్ని వృద్ధిలోకి తీసుకురావడానికి కొట్లో కూర్చున్న అల్లుణ్ణి చూసి పరవశుడయ్యాడు పేరిశాస్త్రి.

అల్లుడితో, "ఇదిగో, అల్లుడూ! శేలు తిరిగి రావడానికి ఒక పదిహేను రోజులు పట్టవచ్చు. ప్రబ్బాడ్డలైం అన్య వ్యాపార లిటిత్తవ్ వెళ్ళాలు. వ్యాపారవ్ జాగ్రత్తగా చూసుకో... ఏ యే రకంవ్ పొడుంవ్ ఎల్లా చెయ్యాల్లో, ఇదిగో, ఈ పుస్తకల్లో రాశా. అవసరమైం పొడుబులు బల్లీ చేస్తూడ్డు. ఇదిగో, బరీ తప్పులివరైతే తప్ప, ఆ గేదెలేతి పొడుమ్, ఆవులేతిపొడుమ్ వాసల చూడకు. వస్తా. జాగర్త!" అని మరీ మరీ హెచ్చరించి, అన్నిటికీ అల్లుడు మంచి బాలుడు లాగా తల ఊపిన తర్వాత గుమ్మందాటి, గ్రామం దాటి, బాటదాటి అడవిదాటి గౌరీశంకర శిఖరం మీద ఉన్న మారేడువనం ప్రవేశించాడు పేరిశాస్త్రి.

ఆహా! విరగ గాసిన మారేడు కాయలతో అంబర వీధిని చుంబిస్తూ ఉన్న ఆ వృక్షాలు పేరిశాస్త్రిని చూడగానే తమ తలలన్నీ వంచి పేరిశాస్త్రి పాదాలుముద్దుంబించాయి. అవును. తమ బిడ్డలైన మారేడు కాయల భవిష్యత్తుకు మార్గదర్శకుడతడేగా! తమ బిడ్డల జన్మ అతని చేతిలోపడకదా, సాఫల్యత నొందేది? అందుకే ఆ

వృక్షరాజాలన్నీ అతనికి నమస్కరించడంతోపాటు తమ ఒడ్డలను కూడా అతని చేతిలోపెట్టడానికి ఆరాటపడుతున్నాయి.

వాటినన్నిటినీ మనసారా ఆశీర్వదించాడు పేరి శాస్త్రి. లెక్కకు నాలుగంటే నాలుగే కాయలు స్వీకరించాడు. "పని ముగించుకుని వచ్చే టప్పుడు మళ్ళీ మీ ఒడ్డలనందరినీ నా వెంట తీసుకువెళ్తాను" అన్నాడు. అంతే ఆ చెట్లన్నీ హర్షామోదాలు వెలిబుచ్చుతూ తమ శిరస్సులు ఊపి మళ్ళీ నిటారుగా నిలబడిపోయాయి.

తను ఇప్పుడు గంగానదీ ద్వీపాలలోకి వెళ్ళాలి. అందుకే అంత తొందర. మారేడు వనం దాటాడు. ఆ పక్కనే పావనగంగ—ఆకాశ గంగ నిండు గర్భిణిలా తాపీగా ప్రవహిస్తూంది. పేరి శాస్త్రికి భక్తి తల ముస్కలైంది. గబగబా గంగలో దిగి స్నానంచేసి, పానంచేసి, పునీతుడై గట్టెక్కాడు. తన దేహం చూసుకుంటే తనకే ఆశ్చర్యం వేసింది. ఎక్కడా ఒంటిమీద మునుపటి ముడతలు లేవు. తన బట్టలూ మునుపటివి కావు. బంగారు జలతారుతో వెలిగిపోతున్న పట్టు పీతాంబరాలు. తన తల తడిమి చూసు కున్నాడు. ఇదివరకటి వెంట్రుకల పిలక కాదు, పట్టు పిలక! ఆ పుణ్య నదీ ప్రభావానికి మురిసి పోయి గంగకు నమస్కరించాడు.

తటాలున కమ్మని వాసన అతని ముక్కు పుటాలను తాకింది. దణ్ణం చాలించి దృష్టి సారించాడు అటూ ఇటూ. కొద్ది దూరంలోనే ఉంది పొగాకు! తను వెదుక్కుంటూ వచ్చిన పావన గంగానదీ ద్వీప జనిత జలపోషిత మధుర మధుర కనక ధూమపత్రం! పెండెలు కట్టి, పెద్ద కుప్పగా పేర్చబడి ఉంది. ఇక తాళలేక పోయాడు. పరుగెత్తుకువెళ్ళి గభాలున ఒక ఆకు తుంచుకున్నాడు. మూడు మూరల పొడవు, మూర వెడల్పు ఉన్న ఆ పొగాకు బంగరు కాంతు లీనుతూంది. ఆప్యాయంగా తన ముక్కుదగ్గర ఉంచి ఘట్టిగా వాసన చూశాడు. దాని సువాసన అతణ్ణి ఆనందపరిచినా, అతని నస్య కామేచ్ఛను మాత్రం తీర్చలేకపోయింది. ఎంత అద్భుతమైన పొగాకైనప్పటికీ, అది నస్యమైనప్పుడేగా, దానికి పరిపూర్ణత సిద్ధించేది?

ఎక్కడైనా నిప్పు దొరుకుతుందేమోనని చుట్టూ కలయచూశాడు. నిర్మానుష్యమైన ఆ ప్రాంతంలో ఎక్కడా పొగవస్తున్న జాడ కూడా లేదు. పిచ్చెక్కిస్తూంది చేతిలోని పొగాకు వాసన. కొండలమీదకు వెళ్ళి వెదికాడు. లాభం లేకపోయింది. రాయికి మరో రాయి కొట్టి నిప్పు పుట్టించడానికి ప్రయత్నించాడు. ఉహూ! నిస్పృహతో, నిరాశతో అలాగే కాళ్ళీడుచుకుంటూ కొండలమీద నడుస్తున్నాడు.

ఇంతలోనే తుమ్మిన శబ్దం, "అబ్బా" అనే మూలుగు వినవచ్చాయి. పేరిశాస్త్రికి పోయిన ఉత్సాహం మళ్ళీ పుంజుకుంది. ఆ తుమ్మిన మనిషిదగ్గర నిప్పు దొరుకుతుందనే ధైర్యంతో ఆ దిక్కుగా నడిచాడు. కొంచెం దూరం వెళ్ళే సరికి అతని దేహానికి కొద్ది వెచ్చదనం తోచింది. మళ్ళీ తుమ్ము వినిపించింది. ఆ దిక్కుగా చూశాడు.

ఆహా! పరమ శంకరుడు ఒక పెద్దరాతిమీద బద్ధకంగా కళ్ళు మూసుకుని పడుకున్నాడు.

పేరిశాస్త్రి జన్మ తరించినట్లయింది. శంకరునికి దణ్ణం పెట్టాడు పారవశ్యంతో. మరో రెండడుగులు వేసేసరికి, తనేదో అగ్ని గుండానికి దగ్గరవుతున్నట్లు కనిపెట్టాడు. "ఎక్కడిది దబ్బా, ఈ వేడి?" అని ప్రశ్నించు కున్నాడు. వెంటనే జ్ఞాపకం వచ్చింది, శంకరుని మూసిఉన్న మూడవ నేత్రం/తాలూకు వేడి— అని.

ఇంక వేరే నిప్పెందుకు? వెంటనే తన చేతి లోని పొగాకును మరో అడుగు ముందుకువేసి కాచడం మొదలుపెట్టాడు. ఆ వేడి పొగాకు లోని గంగను చిటికెలో లాగేసి శివుడి తలపై ఉన్న గంగలో కలిపేసింది. పొగాకు సువాసన రెట్టింపయింది. ముక్కూకరడం మొదలుపెట్టింది పేరిశాస్త్రికి.

గజ్జెలందియలు ఘల్లు ఘల్లు మనగా ఎవరో అటుగా వస్తున్న శబ్దమైంది. ఆ పక్కనేఉన్న పెద్ద రాయి చాటున నక్కాడు పేరిశాస్త్రి. ఆ వచ్చిన దెవరో కాదు. జగన్మాత పార్వతీదేవి "నాథా" అంటూ శివునివద్దకు వచ్చింది.

ఆమె కొక నమస్కారం చేశాడు పేరిశాస్త్రి. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ "ఊఁ" అని తుమ్మాడు పరమశివుడు.

"ఇదేమి, నాథా? ఈ సమయమున శయనించితిరి? అమరావతీ నగరమున నేడు మీరు నృత్యము సేయనియ్య కొంటిరిగదా! లెండు! కాలాతీత మగుచున్నది" అంటూ తట్టి లేపు తూంది. పేరిశాస్త్రికి కళ్ళూరడం మొదలు పెట్టాయి—శివతాండవం చూడాలనే కాంక్షతో.


తప్పనిసరిగా, తుమ్ముకుంటూ లేచాడు శివుడు. "అవును, దేవీ! మరచితిని. ఆ! నందీశ్వరు డెక్కడ?" అంటూ చుట్టూ చూడ సాగాడు.

పార్వతీదేవి "నందీశ్వరా" అంటూ పిలిచింది. దిక్కులు పిక్కటిల్లేటట్లు "అంబా" అని పెద్ద రంకె వినిపించింది.

పేరిశాస్త్రికి ఎల్లా అయినా శివతాండవం చూడాలనిపించింది. గబ గబ తన చేతిలోని తడి ఆరిన పొగాకును అప్పడం నలిపినట్లు నలిపి తన పై కండువా కొంగున భద్రంగా మూట కట్టాడు.

నందీశ్వరుడు పరుగునవచ్చి శివుని ముందు నిలిచాడు. ముందు పార్వతీదేవి, వెనుక శంకరుడు నందీశ్వరుణ్ణి అధిరోహించారు. నెమ్మదిగా పాకు కుంటూ నంది వెనుకకు చేరాడు పేరిశాస్త్రి.

"అమరావతీ నగరమునకు పో, నందీశ్వరా" అన్నాడు శంకరుడు. నంది కదలడం, పేరిశాస్త్రి నందితోక పట్టుకోవడం ఒక్కసారి జరిగాయి.


ఇంకా పొడుగు ఎదగండి

మా నూతన వ్యాయామాలు ఆహార నియమాల క్రమం అనుసరించి ఇతోధికమైన ఆరోగ్యం కూడా చేకూర్చుకోండి. స్త్రీ పురుషుల ఉభయులకూ అనుకూలమైనది. వివరములు ఉచితంగా పొందవచ్చును.



TOTAL HEALTH FOR ALL
283, Azad Market (A.P.V.)
Delhi-6.


ఉచితం

మిక్కిలి అందమైన రంగులలో, ఆశ్చర్యకరమైన తక్కువ ధరలలో చేనేత చీరెలు. 1 చీరె రు. 9-85 2 చీరెలు రు. 18-, 3 చీరెలు రు. 25/- పోస్టేజి, ప్యాకింగు ఉచితం. 2 చీరెలతో ఒక అందమైన చెవి తమ్మలజత ఉచితం. 3 చీరెలతో ఒక బ్లౌజుకు గుడ్డ ఉచితం. స్టాకులు కొద్దిగా ఉన్నవి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి



THE ROYAL STORES (APRW),
*Post Box No. 1774, Delhi-6.*




# వ్యాపార రహస్యాలు

త్రుటిలో శరవేగంతో గగన మార్గాన పయనిస్తున్నారంతా!

దారిలో "స్వామీ! నే డెందువలననో నా పృష్ఠ భాగము నొప్పుచున్నది" అంటూ శివుడితో మొర పెట్టుకున్నాడు నందీశ్వరుడు.

'చచ్చాంరా, దేవుడా' అనుకున్నాడు పేరిశాస్త్రి. ఒళ్ళంతా చెమటలు పోస్తున్నాయి. ఒక చెయ్యి పట్టు కూడా తప్పింది. కాని—

"ప్రతి దినము నన్నొక్కడనే మోయు నీకు నీ దినమున పార్వతిని కూడ మోయువలసివచ్చెను గదా మరి?" అంటూ నవ్వాడు శంకరుడు.

పార్వతి కూడా నవ్వింది.

నందీశ్వరుడు నవ్వకుండా ఉండలేకపోయాడు.

'బతికావురా, దేవుడా' అనుకుని, గట్టిగా పళ్ళు కరిచిపెట్టి ( ఎవరన్నా చూసిఉంటే పేరిశాస్త్రి కూడా నవ్వుతున్నాడనే అభిప్రాయపడేవాళ్ళు ) పట్టు విడిన రెండవ హస్తాన్ని మళ్ళీ మొదటి హస్తానికి తోడు వేశాడు.

అమరావతీనగరం వచ్చేసింది. సంపూర్ణ కనకమయ సౌధం ఇంద్ర భవనం. ఇంద్ర భవనం ముందు అత్యద్భుతంగా అలంకరించబడిన పెద్ద వేదిక. దానిముందు ఎంతో విశాలమైన ఆరు బయలు. మిగిలిన మూడు వైపులా నందనోద్యానవనం.

నందీశ్వరుడు ఇంద్ర భవనం పక్కనే, నందనోద్యానం మొదటనే ఉన్న కల్పవృక్షం పక్కనే దిగాడు.

పేరిశాస్త్రి తటాల్న తోక వదిలి కల్పవృక్షం చాటున దాక్కున్నాడు, 'అమ్మయ్య' అనుకుంటూ.

"అబ్బ! ఉష్" అని ఆయాసపడి తోక దులుపుకున్నాడు నందీశ్వరుడు. శివ పార్వతులు కిందికి దిగి " సేద తీర్చుకో, నందీశ్వరా" అంటూ వేదికవైపు నడిచారు. కాని అక్కడ ఎవరూ లేకపోవడంవల్ల అటూ ఇటూ చూడడం మొదలు పెట్టారు.

ఇది గమనించిన నందీశ్వరుడు లా మెల్లరూ విచ్చేసినట్లు గుర్తుగా "అంబా" అని పెద్ద రంకె వేశాడు.

వెంటనే ఇంద్ర భవనం తలుపులు తెరుచుకున్నాయి. ఇంద్రుడు, శచీదేవి బంగరు కలశంతో బయటికివచ్చి, ఆది దంపతులకు భక్తితో ప్రణమిల్లి, కలశోదకంతో వారి పాదాలు కడిగి, పాదోదకం తమ శిరసుల జల్లుకుని, వారిని అక్కడే సుఖాసీనులను చేసి, నందనోద్యాన వనఫలాలచే వారిని తనియించి, ఒక భృత్యుని రానిచ్చి, శంకరుని ఆయుధాలను భవనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఒక గదిలోనికి పంపించేశారు.

(సశేషం)

## (క్రిందటి సంచిక తరువాయి)

**మరుక్షణమే** శ్రీదేవి తన హృదయపీఠ మలంకరించి ఉండగా దిగాడు విష్ణుమూర్తి. శచీంద్రులు వారిని సత్కరించారు. పేరిశాస్త్రి చెట్టు చాటునుంచే విష్ణుమూర్తికీ, శ్రీ దేవికీ నమస్కరించాడు. విష్ణువు శివుని పక్కనే ఆసీనుడయ్యాడు.

విష్ణువు ముఖం ఎప్పటిలాగా ప్రసన్నంగా లేకపోవడం గమనించిన శివుడు, "జగత్పాలకా! ఏ లోకో నేడు నీ ముఖ మిట్లు డస్సియున్నది?" అని ప్రశ్నించాడు.

"ఏమని చెప్పుదు నాది దేవా! జగమంతయు సల్లకల్లోల గాఢాంధకార బంధురమై యున్నది. శాంతి జ్యోతుల నెట్లు వెలిగింపవలెనో తెలియ రాకున్నది. మదీయ యోచనాశక్తి తరుగుచున్నదేమో!" అని చాలా బాధ పడుతూ చెప్పాడు విష్ణువు.

ఇంతలో బ్రహ్మదేవుడు సరస్వతీ సమేతుడై వచ్చి తన తల్లితండ్రులకు, ఆది దంపతులకు మనసారా మొక్కి, వారి ఆశీర్వచనాలు పొంది, తదుపరి శచీంద్రుల సత్కారాలు స్వీకరించాడు.

పేరిశాస్త్రి భార్యా సమేతుడైన సృష్టి కర్తకు దణ్ణం పెట్టాడు చెట్టు చాటునుంచి.

విష్ణుదేవుని హృదయపీఠం దిగివచ్చిన లక్ష్మీ దేవి, "కుమారా, ఇదేమి? నీ దేహ మిట్లు కృశించినది? నీ చతుర్వదనములును కాంతి బాసినవి?" అంటూ బ్రహ్మదేవుని దేహం నిమురుతూ ప్రేమతో ప్రశ్నించింది.

"జననీ! నా యుద్యోగ మంతటి కఠినతరమైన యుద్యోగము చతుర్దశ భువనముల యందును మరి యొండు గానము. ఎన్నియో ఫాలములను సృజించి యుంచినాను. కాని, వానిపై ఎప్పటికప్పుడు క్రొత్తగా నేమిలిఖింపవలెనో, ఎట్లు లిఖింపవలెనో నా చతుర్మేధలతో యోచించినను దెలియరాకున్నది" అంటూ బ్రహ్మ వివరించాడు.

"నా నాయన కెట్టి యిక్కట్టు లుద్భవించె!" అంటూ వాపోయిందా తల్లి.

సరిగా నృత్య సమయం సమీపించింది.

"ఇకనుప్రక్రమింతమా?" అన్నాడు శంకరుడు. విష్ణువు, బ్రహ్మ త్వరగా వారి వారి ఆయుధాలనూ, వస్తువులనూ భవనంలోకి పంపించారు. సరస్వతి, బ్రహ్మ, శంకరుడు వేదిక ఎక్కారు.

శంకరుడు కాళ్ళకు గజ్జెలు కట్టుకుంటూ "ఓం" అని ఒక్క గుక్క పట్టాడు. శంకరుని ఓంకార నాదాన్ని ఆధారం చేసుకుని సరస్వతి తన వీణాతంత్రులనూ, బ్రహ్మదేవుడు తన మృదంగ మర్దళాన్నీ శ్రుతి చేసుకున్నారు.

చిటికలో విశాలమైన ఆరుబయలంతా దేవతలతో, కిన్నరులతో, గంధర్వులతో, సప్త దిక్పాలకులతో (అష్టమ దిక్పాలకుడు శంకరుడేగా) నిండిపోయింది.

# వ్యాపార రహస్యాలు

### జరిగిన కథ

**పేరిశాస్త్రి సస్యనిలయం యజమాని పేరిశాస్త్రివద్దకు ఒక రోజున భాగవతులు వచ్చారు ఒక్క పైసా అయినా ఇవ్వక వాళ్ళను తరిమివేశాడు పేరిశాస్త్రి ఆ తరువాత శివతాండవం శంకరశాస్త్రి వచ్చి సస్యయోగం ఒకటి చెప్పాడు**

శంకరుని సిగలోని నెలరాజు విశ్వేశ్వర స్తోత్రం చేశాడు. శివరంజని రాగం ఆలపించింది సరస్వతి. శివతాండవం మొదలయింది.

పేరిశాస్త్రికి తన చిరకాల వాంఛ—శివ తాండవ వీక్షణం—ఈనాడు ఈడేరింది. కను కొలకుల వెంట కారిన ఆనందాశ్రువులను తుడుచుకుని మళ్ళీ శివుడివంక చూశాడు. చిత్రం—ఆ నృత్యం చేసేది శివతాండవం శంకరశాస్త్రి!

తను చూసేది నిజమా, కలా? సంభ్రమాశ్చర్యాలు కలిగాయి. ఒక్క చిటికెడు పొడుం కోసం వెదికాడు. ఏదీ? తనింకా పొడుం చెయ్యలేదే! కొంగు ముడిలోని పొగాకునే వాసన చూశాడు ఘట్టిగా.

'ఆహా!' అనుకుని పారవశ్యంతో మళ్ళీ శివుడివంక చూచాడు. శంకరశాస్త్రి కాదు. సాక్షాత్తు పరమశివుడే!

'శివుణ్ణి చూసి శంకరశాస్త్రిగా భ్రమపడి ఎంత అపచారం చేశాను!' అనుకుని పశ్చాత్తాప పడుతూ ప్రాయశ్చిత్తంగా రెండు లెంపలు వేసుకున్నాడు. పొగాకు వాసన మళ్ళీ తన ముక్కు పుటాలను తాకింది. 'లాభంలేదు. ఇక పొడుం చెయ్యాల్సిందే, పీల్చాల్సిందే. లేకపోతే తనకు శివతాండవం చూచి ఆనందించే శక్తి నశించిపోతుంది'.

అడుగులో అడుగు వేసుకుంటూ ఆయుధాల గదివద్దకు వెళ్ళాడు. ఆ గదిని కాపలా కాసేవాడు కూడా శివతాండవంతో తన కళ్ళకు విందు చేసుకుంటున్నాడు, గదికి దూరంగా కూర్చుని.

గదిలో ప్రవేశించాడు పేరిశాస్త్రి. తలుపులు మూశాడు. బ్రహ్మ కమండలం, విష్ణువు గద, శంఖం, బెత్తం దగ్గర పెట్టుకున్నాడు. తన మూటలోని పొగాకు తునకలు కమండలంలో

**పి. నాగాంజనేయులు**

వేశాడు. గద పెట్టి మెత్తగా నూరాడు. శంఖం చేతిలోకి తీసుకుని గదకేసి కొట్టబోయి ఏదో అనుమానం కలగడంవల్ల నోరు తెరిచి ఆలోచిస్తున్నాడు.

వెంటనే అతని నోట్లోనుంచి మరో పేరిశాస్త్రి బయటికివచ్చి, పేరిశాస్త్రికి ఎదురుగా నిలబడి "ఒరేయ్!" అని పిలిచాడు.

ఉలిక్కిపడి చూశాడు పేరిశాస్త్రి. ఎవరితడు? సరిగ్గా తనలాగే ఉన్నాడు. ఎదురుగా అద్దమేమీలేదే! పోనీ, ఉందనుకుంటే—తను ఒక చేత్తో శంఖం, మరో చేత్తో గద పుచ్చుకుని కూర్చుని ఉంటే వీడేమిటి ఉత్త చేతులతో నిలబడ్డాడు? స్వర్గస్థుడైన తన తాతగారు కాదు కదా? ఏమో! తన తాతగారిని తా నెప్పుడూ చూడలేదు.

"ఎవరడ్డీ, నీరు?" ప్రశ్నించాడు పేరిశాస్త్రి.

"ఓరి, నేన్రా. నీ అంతరాత్మని. తెలియడంలా?" నన్నాడు ఆత్మ.

"లున్నెద్దుకు బయటి కొచ్చావ్? ఫో! లోపలికి ఫో! ఎవరల్లా చూశారంటే ఇద్దర్నీ పట్టుకుట్టారు!" కోప్పడ్డాడు పేరిశాస్త్రి.

"నన్నెవ్వరూ పట్టుకోలేరు లేరా! నీకు సాయం చేద్దామని వచ్చాను" అన్నాడు ఆత్మ.

"లున్వేఁ స్సాయవ్ చేస్తావ్, లీ బొద్ద?" ఈసడించాడు శాస్త్రి.

"నామనిషికి నేను సాయం చేయకపోతే, ఇంకెవరు సాయం చేస్తారు? ఊఁ! ఆ శంఖం పగలగొట్టి అందులో వేసి నూరు." ఆజ్ఞాపించాడు ఆత్మ.

"బరి.....విష్ణుబూర్తి కిక్కర్లేదూ? ఇదొక్కటే ఉద్ది ఆయుం ఊదుకుట్టాలిఠి."

"నీ మొహం! విష్ణుమూర్తి మావగారు సముద్రుడనే విషయం మరిచిపోయావు గావాల్ను" అన్నాడు ఆత్మ.

"ఎత్తి బాబయితే బాత్రవ్ అల్లుడి కదే సలిగా దోచి పెడతాడేట్సి?"

"పోనీ! విష్ణుమూర్తి నివసించేది కూడా సముద్రంమీదేగా?" విశదపరిచాడు ఆత్మ.

"అవ్రలోయ్! లాకల్లా లీకే వ్యాపార రహస్యాలు బాగా తెలును. సర్లే! లోపలికి పో, లున్నలేలు పూర్తి చేస్తాలే పొడువ్?" అన్నాడు పేరిశాస్త్రి. వెంటనే అంతరాత్మ ఒక్కసారి తీక్ష్ణంగా పేరిశాస్త్రి వంక చూసి మాట్లాడకుండా దేహ ప్రవేశం చేశాడు.


శంఖం పగలగొట్టి పొడుంలోవేసి నూరాడు



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీవరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లాగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభ నష్టములు జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయములో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1—25 వ.పై.లకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం.) దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయువిధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగాలేనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (A.W.P.) P.B. 86, Jullundur City.**




# వ్యాపార రహస్యాలు

పేరిశాస్త్రి. స్వర్గవాసులే ఊహించే స్వర్గలోకానికి ఒక్క బెత్తెడు ఎడంగా ఉంది, దాని ఘుమాయింపు. ఒక్క చిటికెడు ముక్కులో కెక్కించాడు. అంతా బాగానే ఉంది కాని, దానిలో ఏదో తక్కువైనట్లుంది. ఏం తక్కువైంది చెప్మా? అర్థం కాలేదు ఎంత తన్నుకున్నా. అహం వదులుకుని అంతరాత్మ సాయం అర్థించాడు.

"అయ్యా, ఆత్మగారూ! ఒక్కసారిలా వస్తారా?" అంటూ పిలిచాడు.

"ఏమిట్రా?" అంటూ బయటికి వచ్చాడు ఆత్మ.

"బల్లీ బీసాయవ్ కావాల్సొచ్చిద్ది! ఈ పొడువ్ రుచి చూసి ఇద్దులో తక్కువైద్దేదో చెప్పాలి" అన్నాడు పేరిశాస్త్రి.

"సన్నాసి! నా అంతట నేనొస్తే నువ్వు అనీ, నీ కవసరమైతే మీరు అనీ సంబోధిస్తావూ? ఛీ!" అన్నాడు ఆత్మ.

"ఇక్కబీద ఎప్పుడూ బర్యాదగా ప్రవర్తిస్తా లక్ష్మీ! లాకు సాయుఁవ్ చెయ్యరూ!" అంటూ బతిమలాడు పేరిశాస్త్రి.

"పొడుంలో నెయ్యి వెయ్యలేదురా. తక్కువైందదే. మిగతావన్నీ తంచనుగా వేశావు."

"ఆఁ! అవులక్ష్మీ! ఇక్కడ లెయ్యేదీ?" బుర్ర గోక్కున్నాడు పేరిశాస్త్రి.

"ఒరే, అబ్బీ! ఇది స్వర్గలోకం. అందులోనూ ఇది ఇంద్ర భవనం. ఇంద్రుడు వాడేది కామ ధేనువు నెయ్యేకదురా? లే. ఇంద్ర భవనం లోపలికంటా పోతే, వంటిల్లు వస్తుంది. అక్కడే బంగారు పాత్రలనిండా ఘుమ ఘుమలాడే నెయ్యి ఉంది. తెచ్చుకో." ఉపదేశించాడు ఆత్మ.

పేరిశాస్త్రి లేచి పరుగెత్తబోయాడు. అంతరాత్మ వెంటపడి, "ఒరేయ్, ఆ నెయ్యి నీ అలవాటు ప్రకారం అరచేతిలో వేసుకుని నాకేవు సుమా! దాహమెత్తి 'ధాం' అని చస్తావు. అంత మంచి నెయ్యి" అన్నాడు.

ఆశ్చర్యంతో పేరిశాస్త్రి "ఆఁ" అని నోరు తెరిచాడు. అంతరాత్ముడు లోపలికి వెళ్ళాడు. తనకు కావలసినంత నెయ్యి మాత్రమే తెచ్చుకుని పొడుం చెయ్యడం పూర్తి చేశాడు పేరిశాస్త్రి. తను గౌరీశంకర శిఖరంమీది మారేడు వనంనుంచి తెచ్చిన నాల్గు మారేడు కాయలూ పొడుంతో నింపాడు. విష్ణుమూర్తి బెత్తం తాలూకు చివరి భాగం నాలుగు బిరడాలుగా కోసి, ఆ కాయలకు పెట్టాడు. ఎక్కడి వస్తువు అక్కడ సర్దాడు. త్రిమూర్తుల పొడుంకాయలు తీసి తను మూట కట్టుకుని, తన దగ్గర కాయల్లోని మూడు కాయలు ఆయా స్థానాలలో ఉంచాడు. నాలుగవ కాయలోని పొడుం ఒక చిటికెడుపీల్చి, సంతుష్టాంత రంగుడైనాడు. మళ్ళీ నృత్యం

చూడడానికి తన స్థానంలోకి వెళ్ళాడు.

నృత్యం మాంచి రసపట్టులో ఉంది. పాపం! శివుడు తాళం తప్పకుండా నృత్యం చెయ్యడమే కాకుండా, తనకు వచ్చే తుమ్ములు కూడా తాళంతోనే మిళాయించి, నృత్యం రసభంగం కాకుండా కాపాడుకుంటున్నాడు. సభికులంతా నృత్యానికి పరవశులై చప్పట్లు కొడుతున్నారు మధ్య మధ్య. పార్వతి ...త్రం కనులలో గర్వం ఉట్టిపడుతుండగా సభికులను పరికించి చూస్తూ ఉంది ఆ ఆనంద సందర్భంలో.

బ్రహ్మ తనముందు ముఖంతో శివుని చూస్తూ, ఆటకు తగినట్టు మద్దెలవాయిస్తూ మిగతా మూడు ముఖాలతో సభికులలో కలిగే అనుభూతిని. తిలకిస్తున్నాడు.

సరస్వతీదేవి వీణ వాయిస్తున్న వేళ్ళు శివుని నృత్యంతో పోటీ పడుతున్నాయి.

విష్ణువు నృత్యాన్ని కన్నార్పకుండా చూస్తూ కండువా సర్దుకున్నాడు. పాపం! ఆ కండువా ప్రాదయు పీఠాసీనఅయి ఉన్న శ్రీదేవి దృష్టికి అడ్డమై నిలిచింది.

"నాథా! ఉత్తరీయమును కొంచెము ప్రక్కకు నొత్తిగరవుడు" అంటూ విష్ణువును వేడుకుంది.

విష్ణువు నాలిక కరుచుకొని, చిరునవ్వుతో ఆమె అభీష్టాన్ని నెరవేర్చాడు.

నృత్యం సమాప్తమయింది. కడసారిగా సభికులంతా చప్పట్లు చరిచారు. పేరిశాస్త్రి కూడా నిర్భయంగా చప్పట్లు కొట్టాడు.

ఒక్కసారిగా వేదిక దిగి శంకరుడూ, బ్రహ్మ ఆయుధాల గదివైపు పరుగెత్తారు హడావిడిగా. శంకరుడు తుమ్ముతున్నాడు. వారి హడావిడికి కారణం కనిపెట్టిన విష్ణువు కూడా పరుగెత్తాడు వారివెంట.

బ్రహ్మ, శంకరుడు తమ తమ పొడుంకాయలు తీసి చెరో చిటికెడు పీల్చారు. విష్ణువు గదిలో అడుగుపెట్టి తన పొడుంకాయ తీసుకున్నాడు.

శంకరుడికి తుమ్ములాగిపోయాయి. "అబ్బ! నా శిరోభారము, జలదోషము త్రుటిలో మాయమైనవే" అంటున్నాడు.

"అది సరే! శంకరా! నేను వెంటనే సత్యలోకమున కేగవలెను. ఎన్నినాళ్ళనుండియో నే సృజించిన ప్రాణులు వ్రాతలులేక మురిగిపోవుచున్నవి. నేడేమో నా కాలోచనలు ఝరీపాత వేగమున వచ్చుచున్నవి" అంటూ తన ఆయుధాలు తీసుకుంటున్నాడు బ్రహ్మ.

ఇది విని ఆశ్చర్యపడిన విష్ణువు తనూ ఒక చిటికెడు వేలితో వేసుకున్నాడు. తను చేసిన నస్యానికి కలిగిన మహత్తర శక్తికి గర్వపడుతూ పేరిశాస్త్రి కూడా అప్పుడే ఒక చిటికెడు వేసుకున్నాడు.

విష్ణువు నస్యం పీల్చాడు. ఆశ్చర్యం!

"ఆహా! ఇదేమి? జగత్పాలనము సేయుట కడు సులభమై తోచుచున్నది? లోకమున శాంతి జ్యోతుల నెట్లు వెలిగింపవలెనోయని కుందుచున్న నాకు నేడిన్ని యాలోచనలేమి?" అంటూ కారణంకోసం ఆలోచించాడు; వెదికాడు. "ఆ! అర్థమైనది. మన మిప్పుడు పీల్చిన నస్యము సాధారణమైనది కాదు" అన్నాడు. ఈ మాటలు విన్న పేరిశాస్త్రి ఆనందంతో తన కుడిచేతి చిటికెతో పొడుంపట్టి, ఎడం చేతిలోని నస్య రేణువులను గాలిలోకి దులిపి ఘట్టిగా పీల్చాడు.

"ఈ నస్యము . , ఈ పొడుము కాయలు గాని మనవి కావు. ఏదో మహత్తరశక్తి మనకు వీని ప్రసాదించినది" అన్నాడు విష్ణువు.

బ్రహ్మ, శంకరుడు వంత పలికారు.

పేరిశాస్త్రి గాలిలోకి దులిపిన పొడుం రేణువులు ఆ నందన వనంలోనే ఒకచోట ఉన్న ఐరావతం తొండపు పుటాలకు సోకాయి. దాని కేదో అద్భుతమైన చైతన్యం కలిగింది. ఎప్పుడు వచ్చిందో, ఎటునుంచి వచ్చిందో, పేరిశాస్త్రి మెడలో పూలమాలవేసి, తొండంతో అతన్ని పైకెత్తి ఘీంకరిస్తూ వేదిక దగ్గరకు వచ్చింది. గిలగిలలాడిపోతున్నాడు పేరిశాస్త్రి. అప్పుడే బయలుదేరి వెళ్ళుతున్న సభికులకు విస్మయం, విభ్రాంతి కలిగాయి.

"నరుడు. మానవుడు. భూలోకవాసి" మొదలైన కేకలు వినిపించాయి పేరిశాస్త్రికి. ముచ్చెమటలు పోస్తున్నాయి. త్రిమూర్తులు ఏదో మునిగిపోయిందని వెలుపలికి వచ్చారు.

"ఎవరు నీవు? ఎవ్వడవురా నీవు? ఇచ్చటకు ఎట్లు వచ్చితివి? ఎందుకు వచ్చితివి" అంటూ ఒకటే ప్రశ్నం పరంపర! ప్రతివాడూ ప్రశ్నించేవాడే! ఐరావతం పేరిశాస్త్రిని వేదికపై నిలిపింది.

త్రిమూర్తులు ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు—'ఎవడు వీడు?' అన్నట్టు. పేరిశాస్త్రి వణికిపోతున్నాడు నిలువెల్లా. నోట తడి ఆరిపోతూ ఉంది.

"ఎవడవు నీవు?" అంటూ వచ్చాడు ఇంద్రుడు కర్కశంగా.

పేరిశాస్త్రి చతికిలబడ్డాడు.

ఇంతలో యముడు, చిత్రగుప్తుడు అక్కడికి వచ్చారు.

పేరిశాస్త్రికి నిలువుగుడ్లు కూడా పడ్డాయి.

చిత్రగుప్తుడు తన చేతిలోని తాటాకు గ్రంథంలో చూసి, "వీడు పేరిశాస్త్రి నామధేయుడు. భూలోకవాసి. బ్రాహ్మణుడు. కౌండిన్యస గోత్రుడు. మల్లావధానీ అన్న పుణ్యాంబల ఏకైక పుత్రుడు. నస్య విక్రయమే వృత్తిగా గలవాడు. బహు....." అంటూ పుట తిప్పుతున్నాడు.

వెంటనే విష్ణువు, "ఆగు, చిత్రగుప్తా" అని, పేరిశాస్త్రితో "ఏమి? నిజమే?" అని ప్రశ్నించాడు నెమ్మదిగానే. కొంచెం ప్రాణం తేరుకుంది పేరిశాస్త్రికి.


ధైర్యం కూడదీసుకుంటూ "నిజమే లక్ష్మీ. వీరు ముగ్గురూ ఇప్పుడు పీల్చిన పొడుం చేసింది నేనే. మీ పొడుక్కాయలు దాచేసి, నా పొడు




ఎంబ్రోసియా


50 రవ్వల ముదత పిస్తోలు

లైసెన్సు అవసరంలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, వన్యమృగాలబారినుండి మిమ్ము రక్షించుకొనండి. పిక్నిక్కులు, ప్రయాణాలకు, నాటకాలకు ఉపయోగమైనది.



50 రవ్వల రౌండ్లతో ఆటోమాటిక్. కలిగినది. విరుమిట్లు గొలిపేమంట మిమ్ము ప్రమాదం నుంచి కాపాడుతుంది. 50 రవ్వలతో పెల నం. 33 రు. 13/50. జర్మన్ మోడల్ నం. 99 రు.15/50 వి. పి. పి. ఛార్జీలు 2/50. లెదర్ కేసు రు.3/50. అదనపు రవ్వలు నూరు రు. 5/—

SULEKHA TRADERS (A.P.-13)
Beat No. 13, Aligarh.



కిసాన్
లాంతరు
ఈ రకపువాటిలో ఉత్తమమైనది
అన్ని పెద్ద స్టోర్లలోను లభిస్తుంది
గౌర్ మోహన్ దాస్ & కం.,
233, పాత చైనాబజార్ వీధి, కలకత్తా-1.
ఫోన్: 22-6580.




డాక్టర్ వృత్తి చేయండి !




ఇంటి వద్ద పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస మంచి హోమియోపతిలో మూడు, అత్యున్నతమైన డిగ్రీలు M.D.H., M.Sc. (Homoeo) Gold Medalist, పొందండి. పేరు, డబ్బు గడించండి ఉచిత ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE, (W.A.P.) P.B. 39, Jullundur City.



ఎల్జిన్

మోటార్లను, పంపులను పెట్టుకొనండి



వ్యవసాయక, పారిశ్రామిక నిమిత్తములకు, గృహావసరములకు ఉత్తమమైనవి.

తయారు చేసినవారు: మెస్సర్స్. లక్ష్మీనారాయణ ఇండస్ట్రీస్.
గాంధీపురం, కోయంబత్తూరు—12.

సింగిల్ ఫేజ్, మూడు ఫేజుల మోటార్లు, డొమెస్టిక్ మానోబ్లాకులు, పంపులు, స్టార్టర్, లాం మోటార్లు తయారు చేయువారు.

సేల్సు డిపో: మెస్సర్స్. లక్ష్మీ ట్రేడింగ్ కార్పొరేషన్.
నం. 1, మారిసామప్ప సందు, S.J P. రోడ్డు, బెంగుళూరు—2.

అధికారముపొందిన డీలర్లు మద్రాసు నందు: మెస్సర్స్ బొంబే హార్డ్‌వేర్ సిండికేట్.

PARAMOUNT



లిటిల్స్.
గ్రైప్ వాటర్

పంటిబిడ్డలకు ఎదబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.



తయారుచేయువారు:
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మకూ్యటికల్స్ లిమిటెడ్.
మద్రాసు—2.


# వ్యాపార రహస్యాలు

క్కాయలు అక్కడ పెట్టాలి" అంటూ తన మూటలోని పొడుంకాయలను బయటపెట్టాడు. త్రిమూర్తులు ఒక్కసారిగా వేదికమీదకు గెంతారు. పేరిశాస్త్రిని లేవనెత్తి ఆప్యాయంగా ముగ్గురూ ఒకేసారి అతణ్ణి కౌగలించుకున్నారు. సభికులు ముక్కుంమీద వేళ్ళేసుకున్నారు.

"నాయనా, పేరిశాస్త్రీ! నిర్భయముగా నుండుము" అంటూ శివుడు ధైర్యం చెప్పాడు. పూర్తిగా ధైర్యం కూడ తీసుకున్న పేరిశాస్త్రి నిటారుగా నిలబడ్డాడు.

ఇంతలో బ్రహ్మ, "సభికులారా, నేడు చాల సుదినము. ఇలయున క్షుద్రుడైన మానవుడుగా జన్మించినను, శ్రీ పేరిశాస్త్రి ఈ దినమున మహోత్కృష్టమైన నస్య సృష్టిగావించి, మాచే పీల్పించి, తన్మూలమున లోక కల్యాణమునకు మార్గదర్శకుడైనాడు. ఇతడు మాకే కాదు, మన కందరకును ప్రీతి పాత్రుడైనాడని విశ్వసించుచున్నాను" అన్నాడు ఉపన్యాసధోరణిలో.

"అవును. నిజము. సత్యము. నిక్కము. వాస్తవము" మొదలైన మాటలు సభా ముఖం నుంచి వెలువడ్డాయి.

"ఇతడే ఇటుపై వర్షమున కొకతూరి మా ముగ్గురకును నలిపిన నస్యము సరఫరా చేయుగలడని నమ్ముచున్నాము" అన్నాడు శంకరుడు. చెప్తున్నట్లు తల ఊపాడు పేరిశాస్త్రి.

మళ్ళీ బ్రహ్మ, "చరాచర జీవకోటికి స్రష్టనైన నేను నీని కిప్పుడు 'నస్య బ్రహ్మ' యను బిరుదు నొసంగుచున్నాను" అన్నాడు. సభలో చప్పట్లు వినిపించాయి.

"నీని నుదుట నే నిదివరలో లిఖించిన వ్రాతను చెరపివైచి, నీనికి సహస్రవర్ష ఆయుర్దాయమును, సకల భోగ భాగ్యప్రదమైన జీవితమును, జీవితానంతరము స్వర్గధామమును కలుగునట్లుగా తిరుగ వ్రాయుచున్నాను" అంటూ బ్రహ్మదేవు డన్నంతపనీ అప్పుడే పూర్తి చేశాడు. సభికులుహర్షధ్వానాలు చేశారు.

తనకొక మంచివాడు వస్తాడనే నమ్మకం దొరికింది ఇంద్రుడికి. చాలా సంతోషంతో చప్పట్లు కొట్టాడు. తన లోకానికి త్వరలో రావాల్సినవాడు ఆ ఎప్పటికీ రావలసిన అవసరమే లేకుండా పోయినందుకు యమునికి కష్టం కలిగింది. అందుకే చప్పట్లు కొడదామన్నా అతనికి చేతులు రాలేదు. చిత్రగుప్తుడు బ్రహ్మ చేతకు కంగారు పడిపోయాడు.

"బ్రహ్మదేవా, నీని యాయుర్దాయము చతుష్షష్టి వర్షములు మాత్రమే" అంటూ చిత్రగుప్తుడు తన చిట్టా పుచ్చుకుని లేచాడు.

"శ్! మాట్లాడకుము, చిత్రగుప్తా! నీ పొత్తము నందలి ఇతని వివరములుగల పత్రము లన్నియు నూడబెరికి క్రొత్త పత్రములపై నే

నరిక్రొత్తగ వ్రాసిన ఈ వివరములన్నియు చూచి మరల వ్రాసికొమ్ము" అని ఆజ్ఞాపించాడు బ్రహ్మ. చదికింబడ్డాడు చిత్రగుప్తుడు. పేరిశాస్త్రి సంతోషం చూచి తీరవలసిందే కాని, వ్రాయ వలవికాదు.

అక్కడినుంచి బహుమాన ప్రదానం జరిగింది.

జగన్నాటకుడైన విష్ణువు పేరిశాస్త్రి నివాస గ్రామానికి అతణ్ణే రాజునుచేసి, అతని ఇల్లు పెద్ద కోటగా మారేలాగ వరం ఇచ్చాడు, 'విష్ణు సాంక' అనే బిరుదు తోసహా. శంకరుడు అతనికో పెద్ద మారేడు వనాన్ని, అక్షయ ధూమవ్రత వనాన్ని, చిటికెడు విభూతిని ప్రసాదించి 'విష్ణు వశం కర', 'జలదోష భయంకర' అనే రెండు బిరుదులను ప్రసాదించాడు.

సరస్వతీదేవి అతని నాలుకపై 'అశేష విజ్ఞానమ్' అని వ్రాసింది. లక్ష్మీదేవి బంగారు కాసులు కురిపించిందతనిమీద. పార్వతీదేవి చిటికెడు కుంకుమా, వెయ్యి సంవత్సరాల గారంటీతో అతని భార్యకుగాను మంగళ సూత్రాలూ ఇచ్చి, అభయ హస్తం చూపించింది.

ఇంద్రుడు మూడు ఉద్ధరిణెల అమృతం ఇచ్చాడు. దేవతలంతా పుష్పవృష్టి కురిపించారు. పేరిశాస్త్రి ఉబ్బి తబ్బిబ్బయ్యాడు. తను కూడా ఒక ఉపన్యాసం ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు.

"నవ దిక్పాలకులారా! బుక్కోటి దేవతలారా! బీ అద్దరికీ లావద్దలబులు. లా జీవిత చరిత్రలో లేడొక బహా పర్వదిలం! ఎద్దువల్ల అలగా బహాలు బావులైల బీ అద్దరి బుద్దా కేవలం బాలవుడలైల లేలు బుల్లోక బులకూ పూజ్యులైల త్రిబూర్తులచే....త్రిబూర్తులచే..." ఇంతవరకూ చెప్పినవాడు సంతోషం ఎక్కువైనందువల్ల మాటలకోసం వెదుక్కోవడం మొదలుపెట్టాడు.

"పూజ్యులైల త్రిబూర్తులచే...." సంతోషం ఉరకలువేసి ఆనందబాష్పాలు రాలాయి.

"త్రిబూర్తులచే ఘలంగ్గా తస్కరిప్పబడ్డాలు" (సత్కరింపబడ్డాను అని అనాలనే ప్రయత్నం) అని తన తప్పుకు నాలుక కరుచుకుని దిద్దుకోవడానికి ప్రయత్నించాడు భయం భయంగా. యావత్సభికుల ముఖాలు, త్రిమూర్తుల ముఖాలు కోపంతో జేవురించాయి.


సమయంకోసం వేచి ఉన్న యముడు, "ఓరీ! నరాధమా! శ్వానమును గద్దె నెక్కించినను, నిజ బుద్ధిని కోల్పోవునా?" అంటూ ఉరిమినట్లు అరిచి తన చేతిలోని గదను పేరిశాస్త్రి మీదకు విసిరాడు.

* * *

"అబ్బో!" అంటూ మంచంమీదనుంచి ఎగిరి కిందపడ్డాడు పేరిశాస్త్రి. గబ గబలాడి పోతూ చుట్టూ చూశాడు. ఏముంది? తన ఇల్లే! తన మంచమే!! కళ్ళు నులుముకుని మళ్ళీ చూశాడు. అయినా తన ఇంట్లోనే తాను ఉన్నాడు. 'అరె! కలా?' అనుకున్నాడు. నవ్వుకున్నాడు. కానీ ఆ నవ్వు ముఖం తటాలున ఏడుపు ముఖంగా మారిపోయింది. కారణం? పక్కనే మంచంమీద పడుకున్న శంకరశాస్త్రి తను కింద పడడం చూశాడేమోనని అనుమానంతో అటు చూశాడు.

మంచానికి వేసిన దోమ తెరా లేదు, శంకరశాస్త్రీ లేడు. గబగబా వీధి గుమ్మం దగ్గరకు పరుగెత్తాడు. వీధి తలుపు గడియతీసి ఉంది. బయటకు తొంగి చూశాడు. కారుచీకటి.

"నా ప్రాణం తీశావురో దొంగ బుద్ధా కొడకా" అని ఒక్కసారి గట్టిగా అరిచి ఏడుస్తూ అక్కడే కూలబడ్డాడు. ఆ కేకకు ఉలిక్కిపడిలేచి పరుగెత్తుకు వచ్చింది పిచ్చమ్మ. మొత్తుకుంటూ విషయం చెప్పాడు పేరిశాస్త్రి.



బిజాపూర్ మసీదు ఫోటో—కె. ఎస్. సావిత్రి (మైసూరు-4)

తిట్టిన తిట్టు తిట్టకుండా (శంకరశాస్త్రిని) తెల్లవార్చారు.

ఉదయం 7 గంటలు.....8 గంటలు....9 గంటలు.....అయినా పేరిశాస్త్రి దుకాణం తెరవలేదు. మళ్ళీ మాట్లాడితే పొడుంపీల్చ లేదు. ఇంకా చెప్పాలంటే ముఖం కడగలేదు. స్నానమూ చెయ్యలేదు. బెంగ! బెంగ! బెంగ! శూన్యంలోకి చూస్తూ వెక్కి వెక్కి ఏడుస్తూ మథన పడుతున్నాడు.

పిచ్చమ్మ కూడా బాధపడింది. కాని అతణ్ణి ఓదార్చడానికి ప్రయత్నించి తిట్లుతిని మాట్లాడకుండా కళ్ళల్లో నీళ్ళు కుక్కుకొని బిందెతో నీళ్ళు తేవడానికి వెళ్ళిపోయింది.

ఇంతలో "పేరిశాస్త్రిగారు మీరేనా?" అంటూ వచ్చాడొక సబిన్స్పెక్టర్. అతడి వెనక ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు. ఉలిక్కిపడ్డాడు పేరిశాస్త్రి.

"ఆఁ!" అన్నాడు నోరు వెళ్ళబెట్టి.

"పేరిశాస్త్రిగారు మీరేనా అంటున్నాను" అన్నాడు ఇన్స్పెక్టరు కఠినంగా.

గబుక్కున లేచి నిలబడి, కన్నీళ్ళు తుడుచుకుంటూ "అవునండి! ఏఁ?" అన్నాడు బెరుగ్గా.

"మీ దుకాణం తెరవండి. సోదా చెయ్యాలి."

ఒళ్ళు మండింది, అసలే దోమతెర పోయి ఏడుస్తున్న పేరిశాస్త్రికి.

"ఎద్దుకు? లేలే తప్పు పలి చేశాలు? అయిలా దుకాణల్లో బీరు పట్టుకులేదే బుద్ది?"

"ముందర షాపు తెరవ్వయ్యా. ఎదురు ప్రశ్నలు వేయకు. ఊఁ!" గద్దించాడు ఇన్స్పెక్టర్. చచ్చినట్టు షాపు తెరిచాడు పేరిశాస్త్రి. అంతా లోనికి ప్రవేశించారు.

బల్లమీద ఉన్న జాడీ మూతలు ఒక్కొక్కటే తీసి వాసన చూస్తున్నాడు సబిన్స్పెక్టర్. ఒక జాడీ వాసన చూసి "కల్తీ వస్తుం" అంటూ ఆ జాడీని తన వెనకఉన్న పోలీసు చేతికిచ్చాడు. బిక్కముఖం పెట్టాడు పేరిశాస్త్రి. మరో

## పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వేళ్ళు పాతుకపోయి పాదము నేలపై పెట్టలేక రాళ్ళు తగిలిన త్రుళ్ళిపడువారు పైపూతగా వాడిన వ్రేళ్ళతో సహా మాయంచేయుగల సంజీవి పెం పోస్టు ఖర్చులతో రు. 5-50 న. పై.

కొక్కోకము చిత్రపటములుగలది రు. 1-50

తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4-50

తెలుగు అంగ్లభాషాబోధిని రు. 5-00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో

3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1



## శ్రీస్వదేశి ఆభరణములు



శ్రీస్వదేశి గోల్డు కవరింగు వర్క్సు

నం చిలకలపూడి PO • కృష్ణాజిల్లా



## మొటిమలు మాయమగును

నిక్సోడెర్మ్ (NIXODERM)ను వాడినతో మొటిమలు మాయమగును. నేడే వ్రాసి నిక్సోడెర్మ్ (NIXODERM) వాడి ... చర్మము మృదువుగాను, ... నిక్సోడెర్మ్ (NIXODERM) సంహరించును. ... నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే ...


# వ్యాపార రహస్యాలు

జాడీ. దడ పట్టుకుంది. మూడవ జాడీ కూడా అందించాడు సబిన్స్పెక్టర్.

'బాబు' మంటూ సబిన్స్పెకర్ కాళ్ళుచ్చుకున్నాడు పేరిశాస్త్రి. "అయ్యా, కక్కుర్తిపడ్డ్. బుద్ధి గడ్డితిని....." అంటున్నాడు.

"ఏ బుద్ధికి అన్నం తినిపిస్తావా? వదులు కాళ్ళు" అంటూ కాళ్ళు లాగేసుకుంటున్నాడు ఇన్స్పెక్టర్. పేరిశాస్త్రి పట్టు విడవకుండా మరి కాస్త ఏడుస్తున్నాడు.

"లేస్తావా, ఈడ్చెయ్య మంటావా?" పేరిశాస్త్రిని దబాయించాడు.

"అయ్యా! మీకు దణ్ణాలెడతా! నా పరువు పోతుద్ది. నా భార్య కూడులేక చస్తుద్ది." మొర పెట్టుకున్నాడు శాస్త్రి.

"వీల్లేదు. కల్తీ సరుకు అమ్మేవాణ్ణి వదిలితే నా పరువు పోదూ! ఊఁ! కాళ్ళు వదులు."

లాభం లేదనుకున్నాడు పేరిశాస్త్రి. కన్నీళ్ళు ఉత్తరీయంతో తుడుచుకుని, తటాలున లేచి ఇంట్లోకి పరుగెత్తుకు వెళ్ళి క్షణంలో తిరిగివచ్చాడు వంద రూపాయల నోటుతో.

"అయ్యా, ఇది మీవద్ద ఉంచండి" అంటూ సబిన్స్పెక్టర్ జేబులో పెట్టాడు నోటు. మెత్తబడ్డాడు ఇన్స్పెక్టర్....

"ఊఁ! ఇంకెప్పుడూ కల్తీ నెయ్యి అమ్మవు గదా?" అన్నాడు.

"అబ్బెబ్బే. అస్సలు చెయ్యనండి! అబ్బతోడు" అంటూ నెత్తిన చెయ్యి పెట్టుకున్నాడు స్కూలు పిల్లవాడులాగా.

"అయితే ఈ నెయ్యంతా మురికి కాలవలో పంచెయ్యి."

"అల్లాగే లెండి" అంటూ మూడు జాడీల నెయ్యమూ మురికి కాలవలో కుమ్మరించాడు.

"గుడ్. బుద్ధిగా ఉండు! ఆఁ! ఈ నూరు రూపాయలూ ఎందు కిచ్చావు నాకు?" ప్రశ్నించాడు సబిన్స్పెక్టర్ కొంటెగా.

"నా పాప పరిహారార్థం.... నా బుద్ధి గడ్డి తినకుండావుండే లంచికత్తెం."

"వెరీ గుడ్! ఆఁ! చూడండి. మీ మనస్ఫూర్తిగా, సంతోషంతో వీళ్ళిద్దరికీ ఏమన్నా.." అంటూ పోలీసులను చూపించాడు.

"అయ్యో! తప్పకుండా" అంటూ గబగబా గల్లాపెట్టె తెరిచి రెండు అర్ధ రూపాయ బిళ్ళలుతీసి పోలీసులకిస్తూ, "నా బలస్ఫూర్తిగా, సతోషతో యిలివ్వగలిగిద్ది ప్రస్తుతానికి. తీసుకోండి" అన్నాడు. పోలీసులు సలాం కొట్టారు.

"సరే! దుకాణం మూసేయి" అంటూ బయటికివచ్చి నిలబడ్డాడు ఇన్స్పెక్టర్. పోలీసులు అతణ్ణి అనుసరించారు. పేరిశాస్త్రి దుకాణం తలుపులు మూసి 'ఇన్స్పెక్టర్ ఇంకా వెళ్ళిపోడేం?' అనుకుంటున్నాడు మనసులో. మళ్ళీ భయం ఎక్కువయిం దతనికి.

ఎక్కడనుంచి వచ్చాడో శివతాండవం శంకరశాస్త్రి "ఇదిగోనండి పేరిశాస్త్రిగారూ, మీ దోమతెర. మీరు రాత్రి పెట్టిన భోజనానికీ, చూపిన ఆదరణకూ నా కృతజ్ఞత" అంటూ పేరిశాస్త్రికి దోమతెర ఇచ్చి సబిన్స్పెక్టరును చూస్తూ "ఏరా! వచ్చిన పనైందిగా? పోదామా మరి?" అన్నాడు.

పేరిశాస్త్రి కంతా అయోమయంగా ఉంది.

"పోదాము. ఇంతెందుకు?" అంటూ సబిన్స్పెక్టర్ తన జేబులోని నూరు రూపాయల నోటు బయటికితీసి, "చిటికెడు పొడుం కూడా పెట్టని పేరిశాస్త్రిగారు నూరు రూపాయలు నాకు, ఒక రూపాయి పోలీసులకు—మొత్తం నూటొక్క రూపాయలు బహూకరించారు. కాని...మనకు కావలసిందెంతరా, అబ్బాయీ?" అంటూ శంకరశాస్త్రిని ప్రశ్నించాడు.

"అయ్యవారికి చాలు ఐదువరాలు
పిల్లవాళ్ళకు చాలు పప్పు బెల్లాలు
భాగోతులకు చాలు నూరుపైసాలు" అంటూ

రాగయుక్తంగా పాడి ఫక్కున నవ్వాడు శంకరశాస్త్రి. అతనితోపాటు పోలీసులూ, ఇన్స్పెక్టరూ శ్రుతి కలిపారు. "అయ్యా, పేరిశాస్త్రిగారూ! మీ నూరు రూపాయలు మీరే తీసుకోండి. మీరు సంతోషంతో మనఃస్ఫూర్తిగా ఇచ్చిన ఒక రూపాయీ మాకు చాలు. మీ దగ్గరనుంచి ఒక్క రూపాయి కాదు గదా, ఒక్క పైసా కూడా వసూలు చెయ్యలేమన్నారుగా! చూశారా? మీచేత్తో మీరే నూరు రూపాయలు, నూరు పైసాలు కూడా ఇచ్చారు. బతికి బాగుంటే వచ్చే ఏడు మళ్ళీ మీ దర్శనం చేసుకుంటాము. మరి సెలవు" అంటూ ఆ నోటు పేరిశాస్త్రి చేతిలోపెట్టి నమస్కరించి కదిలాడు ఇన్స్పెక్టర్. అతనితోపాటు మిగిలినవాళ్ళు కూడా దణ్ణంపెట్టి కదిలారు. గుడ్లప్పగించి పిచ్చి చూపులు చూస్తున్నాడు పేరిశాస్త్రి.

అప్పుడే మరో పక్కనుంచి విప్పటి కృష్ణుడూ, సత్యభామా "భామనే! సత్యభామనే" అని పాడుకుంటూ వచ్చి, పాటలోనే పేరిశాస్త్రిని వెక్కిరించి, సబిన్స్పెక్టరు వగైరాలతో చేరిపోయారు పగలబడి నవ్వుతూ.

అప్పటికి పేరిశాస్త్రికి విషయం బోధపడి నట్లుంది. రౌద్రం రగుల్కుంటూ ఉంది.

నీళ్ళ బిందెతో వచ్చింది పిచ్చమ్మ. మహోగ్రుడయ్యాడు పేరిశాస్త్రి ఆమెను చూస్తూనే. "అందరికీ నా పెళ్ళాంవేష కూడా వేస్తుల్లరుట్రా? బిటాపోలు తగలెయ్య" అంటూ లేచాడు ఆమెమీదకు.

ఆమె చంకలోని నీళ్ళ బిందె అతని పాదాల మీద పడింది, ఆమెను కొట్టవద్దని వేడుకుంటున్నట్టుగా. ★